క్లుప్తంగా

దీక్షాస్వాముల నగర సంకీర్తన



పెనుగంచిప్రోలు: గ్రామంలో గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారి దీక్షా స్వాముల నగర సంకీర్తనను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షా స్వాములు జ్యోతులు పట్టుకుని కాశీ గురుస్వామి ఆధ్వర్యంలో నగర సంకీర్తన నిర్వహించారు.

పద్మశ్రీ అవార్డు ప్రకటనపై హర్షం



వీరులపాడు: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందా కృష్ణమాదిగకు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం అభినందనీయమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మందా పిచ్చయ్య మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ ప్రకటించడంపై హర్షం వ్యక్తంచేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వీఅన్నవరం గ్రామంలో ఆదివారం కేక్ కట్ చేశారు. నాయకులు మార్కపూడి రామారావు మాదిగ, బంక రాజు మాదిగ, విష్ణువర్ధన్ మాదిగ, శరత్ మాదిగ, యాకోబు మాదిగ, సంగయ్య, బుల్లబ్బాయ్ పాల్గొన్నారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల: మూడు దశాబ్దాలుగా అలుపెరగని ఉద్యమం చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ కన్వీనర్ మందా కృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం అభిందనీయమని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్ష్యుడు శేషం గోపాలరావు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. హర్షం వ్యక్తంచేసిన వారిలో రాష్ట్రోపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడు వేముల భిక్షమయ్య, సంఘ నాయకులు సురేష్‌బాబు, శేషం వెంకట్రావు, పులి శ్రీనివాసరావు ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవం



జగ్గయ్యపేట అర్బన్ : స్థానిక నకాశిబజారులోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయ 34వ వార్షికోత్సవ ఉత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితులు రామప్ప పంతులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి లక్షనామములతో కుంకుమార్చన, కుంకుమ పూజలు నిర్వహించారు. దేవస్థానం ఇంప్రూవ్‌మెంట్ ప్రైవేటు కమిటీ ప్రతినిధులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసన



నందిగామటౌన్: కేంద్రప్రభుత్వం లౌకిక వ్యవస్థ, ఫెడరల్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు విమర్శించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం గాంధీసెంటరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర కల్పనపై చట్టం చేయకుండా వ్యవసాయ రంగాన్ని దొడ్డిదారిన కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ దేశంలో మత ఘర్షణలు సృష్టిస్తూ ప్రజల ఐక్యతకు విఘాతం కలిగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. నాయకులు శ్రీనివాసరావు, రాయుడు, వెంకటేశ్వరరావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

వత్సవాయి : మండలంలోని వత్సవాయి–వేములనర్వ రహదారిలో పొలాల మధ్య కోడిపందేలు నిర్వహిస్తున్న పదిమంది పందెంరాయుళ్లను పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి 7 కోళ్లు 15 సెల్‌ఫోన్లు, 15 వేల నగదు స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. దాడుల్లో చిల్లకల్లు, జగ్గయ్యపేట ఎస్ఐలు సూర్య శ్రీనివాస్, రాజు సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం, నగదు అపహరణ



నరసింహారావుపాలెం(వీరులపాడు): ఓ ఇంటి గేటు, తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడిన ఘటన ఆదివారం నరసింహారావుపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు మాగం శ్రీనివాసరావు తెలిపిన సమాచారం మేరకు కుటుంబసభ్యులతో కలిసి పొలం పనులకు వెళ్లి సాయంత్రం ఐదు గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చేసరికి గేటు, ఇంటి తలుపులకు తాళం పగలగొట్టి ఉన్నాయి. ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువాలోని రూ. 87వేల నగదు, మూడు కాసుల నాంతాడుతోపాటు వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ అనిల్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని చోరీతీరును పరిశీలించారు. బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



పెనుగంచిప్రోలులో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీను, ఎంపీపీ, టీచర్లు



కంచికచర్ల తహసీల్దార్ కార్యాలయంలో..



నందిగామలో జెండా వందనం చేస్తున్న ఆర్డీవో బాలకృష్ణ



వత్సవాయిలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంఈవో, ఉద్యోగులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



నందిగామలో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే జగన్‌మోహనరావు



పేటలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే తాతయ్య తదితరులు



నందిగామలో జెండావందనం చేస్తున్న విప్ సౌమ్య, నాయకులు



చిల్లకల్లు ఎంపీడీవో కార్యాలయంలో ...

నందిగామటౌన్: గణతంత్ర దినోత్సవ వేడుకలను నందిగామ నియోజకవర్గంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించి అమలుపరిచిన ఘనత ఒక్క భారతదేశానికే దక్కిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఆయన జాతీయజెండాను ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్ మోహనరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగ విలువలను పరిరక్షించేలా విశ్వసనీయ పాలన సాగించారని వివరించారు. మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మంచాల చంద్రశేఖర్, నాయకులు నెలకుదిటి శివనాగేశ్వరరావు, ఓర్సు జ్వాలా, మార్త శ్రీను, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, షేక్ జాఫర్, వడ్డెల్లి శ్రీను, పొరుపల్లి హరిబాబు, షేక్ యాకుబ్ అలీ, వీసం దుర్గారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో...

పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

నందిగామలోని డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో బాలకృష్ణ, మున్సిపల్ కార్యాలయంలో ఏఈ ఫణి శ్రీనివాస్, పోలీస్ స్టేషన్‌లో సీఐ వైవీఎల్ నాయుడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కోర్టు సముదాయంలో న్యాయమూర్తి లక్ష్మీరాజ్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి రియాజ్, న్యాయవాదులు పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యాసాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏపీపీ ఈశ్వరప్రగడ రంగారావు, న్యాయవాదులు పీఎల్ నరసింహారావు, మట్టా ప్రసాద్, ఎక్కిరాల హనుమంతరావు, దర్శి అర్జున్, కన్నెకంటి జీవరత్నం, బొందలపాటి రామకృష్ణ, మన్నెం నారాయణరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

పేట వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

జగ్గయ్యపేటఅర్బన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు జాతీయజెండాను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండావందనం చేశారు. ఈసందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగస్ఫూర్తితో గత ఐదేళ్లలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమంకోసం అనేక పథకాలను అమలుచేశారని గుర్తుచేశారు. సంక్షేమవిప్లవాన్ని సృష్టించడంతో పాటు రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషిచేశారని పేర్కొన్నారు. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా విజయవాడలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 206 అడుగుల విగ్రహాన్నిఏర్పాటుచేసి ప్రపంచదేశాల్లో దేశ కీర్తిప్రతిష్టలను చాటిచెప్పారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు వట్టెం మనోహర్, బూడిద నరసింహారావు, మాజీ అధ్యక్షుడు చౌడవరపు జగదీష్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు శేషగిరిరావు, నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు మండవ శ్రీనివాసగౌడ్, బద్దునాయక్, మన్నె అప్పారావు, పి.సత్యశ్రీనివాసరావు, బీసీ నాయకులు పోలంపల్లి రాధమ్మ, చాపల వెంకటేశ్వర్లు, తిరుమలగిరి దేవస్థానం డైరెక్టర్ వెంకటేశ్వరరావు, నాయకులు బీఎస్ఎన్ఎల్ రామారావు, గొట్టిపాళ్ల సురేష్, గోగుల వెంకయ్య, రూపం పుల్లయ్య, బుల్లియ్య, పృథ్వీ, బండి రాజు, దేవరశెట్టి అంజి పాల్గొన్నారు.



పేటలో వైఎస్సార్ సీపీ ఆఫీసులో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు

జగ్గయ్యపేట పట్టణంలో..

గణతంత్ర దినోత్సవ వేడుకలను జగ్గయ్యపేట పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద, 31వ వార్డు విష్ణుప్రియనగర్‌లోని 150 అడుగుల జాతీయ స్తూపం వద్ద మున్సిపల్ కమిషనర్ ఎం.రామ్మోహనరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొని జెండా వందనం చేశారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ యువకులు దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. సామాజికసేవలో పాలు పంచుకొని ఆదర్శ సమాజావిష్కరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో ...

స్థానిక కోర్టు ప్రాంగణంలో జడ్జి ఎం.శోభారాణి జెండావందనం చేశారు. ఈసందర్భంగా న్యాయవాది, కార్గిల్ యుద్ధ మాజీ సైనికుడు బలగం దేశింగ్ రాజును సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపాగ సుందరరావు, సీనియర్ న్యాయవాదులు ఈవీజగన్నాథరావు, బద్దుల వెంకట్రామయ్య, కాసరగడ్డ నాగేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, జి.లక్ష్మీనారాయణ, గోనెల వెంకటేశ్వర్లు, కరిసె రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

బీజేపీ పట్టణ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. ఆ పార్టీ జిల్లా నాయకులు అన్నెపాగ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు యాపంగు రాజా, పేట మండల అధ్యక్షుడు తిరుపతి రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి, మండల ప్రధానకార్యదర్శులు షణ్ముఖ, కొల్లి భాను, వేద సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని జెండావందనం చేశారు.

వీరులపాడు మండలంలో..

వీరులపాడు:మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జుజ్జూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అరుంధతీదేవి, ఎంపీపీ కోటేరు లక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ హుస్సేన్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ అనిల్, ఎన్ఆర్‌జీఎస్ ఆఫీసు వద్ద ఏపీవో జనార్దన్ జాతీయజెండాను ఎగురవేశారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండావందనం చేశారు. ఈవోపీఆర్డీ ఏసుబాబు, ఎంఈవోలు వెంకటరత్నం, కెనడీ, సర్పంచ్ రమావత్ కోటి, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, వైస్ ఎంపీపీ నాగుల్‌మీరా, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో...

పట్టణంలోని జనసేన పార్టీలో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, జాతీయజెండాను ఆవిష్కరించారు. గాంధీజీ, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆయా సంస్థల్లో...

స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థల్లో జరిగిన వేడుకల్లో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ శిక్షణలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు అందజేశారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చేగు విద్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), సీఐ కార్యాలయంలో సీఐ వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు, రెవెన్యూకార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీదేవి, 5వవార్డులో కౌన్సిలర్ వట్టెం మనోహర్, వ్యవసాయ మార్కెట్ యార్డులో డైరెక్టర్లు జాతీయజెండాను ఆవిష్కరించారు. నాగార్జున హైస్కూల్‌లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. శ్రీవాసవి సేవాసమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న ధరణికోట వారి పెన్షనర్స్ భవన్‌లో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, పోస్టాఫీసు వద్ద ఉన్న ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు జెండావందనం చేశారు.

జగ్గయ్యపేట మండలంలో..

జగ్గయ్యపేట: గణతంత్ర దినోత్సవ వేడుకలను జగ్గయ్యపేట మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వతంత్ర సముపార్జనకు ప్రాణాలర్పించిన మహనీయుల చిత్రపటాలకు అధికారులు, నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయం వద్ద మాధవశర్మ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ తోట సూర్యశ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండావందనం చేశారు. గండ్రాయి, చిల్లకల్లు, అనుమంచిపల్లి, పోచంపల్లి, గౌరవరం, అన్నవరం, ముక్త్యాల గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేశారు. ధర్మవరప్పాడుతండాలోని రామ్‌కో సిమెంట్స్ కర్మాగారంలోని సేతురామమ్మాల్ విద్యామందిర్‌లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రామ్‌కో ఎండీ పీఆర్ వెంకటరామరాజు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా పోటీల విజేతలకు బహుమతులు అందించారు.

పెనుగంచిప్రోలు మండలంలో...

పెనుగంచిప్రోలు: మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాయలంలో ఎంపీడీవో జి.శ్రీను, రెవెన్యూకార్యాలయంలో తహసీల్దార్ ఎ.శాంతిలక్ష్మి , శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఈవో బీహెచ్‌వీఎస్ఎన్ కిషోర్‌కుమార్, పీహెచ్‌సీలో వైద్యాధికారి పి.ఇందిర, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఎంఎస్‌కె అర్జున్, ఎమ్మార్సీలో ఎంఈఓ రవీంద్రనాయక్, సచివాలయం వద్ద కార్యదర్శి శ్యామ్ జాతీయజెండాలను ఆవిష్కరించి జెండావందనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయిలు, వసతి గృహాల్లో వార్డెన్లు జాతీయజెండాలను ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, శ్రీతిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఏపీఓ తిరుపతయ్య, ఏవో సిద్ధారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల:76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కంచికచర్ల మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు.రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ మానస, మండల పరిషత్ కార్యాలయంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు జాతీయజెండాలను ఆవిష్కరించి జెండావందనం చేశారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, సర్పంచి వేల్పుల సునీత తదితరులు పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రాజు, సర్కిల్ కార్యాలయంలో వద్ద సీఐ చవాన్, గండేపల్లి, పరిటాల, ఎస్.అమరవరం, చెవిటికల్లు, కొత్తపేట, బత్తినపాడు గ్రామ సచి వాలయాల వద్ద సర్పంచులు బొక్కా రవికుమార్, యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, కోదాటి సీతారాం, బుడ్డి విజయలక్ష్మి, ప్రత్తిపాటి సునీత, జంగా సంతోషరావు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



నందిగామ బార్ అసోసియేషన్ కార్యాలయంలో..



జెండా ఆవిష్కరిస్తున్న కార్యదర్శి శ్యామ్, సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, ఉద్యోగులు

ఇంజినీరింగ్ కళాశాలల్లో...

స్థానిక మిక్, అమ్రితసాయి, ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా కళాశాలల కరస్పాండెంట్లు మాగంటి శ్రీనివాసరావు, కె.రామ్మోహనరావు, ముత్తవరపు శ్రీనివాసబాబు పాల్గొని జెండా వందనం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు

వత్సవాయి మండలంలో...

వత్సవాయి: గణతంత్ర దినోత్సవ వేడుకలను వత్సవాయి మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎస్.రాంబాబు, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో ఎల్.నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు, పంచాయతీ కార్యాలయం వద్ద ఈఓ చాంద్‌సాహెబ్, సర్పంచ్ భూక్యా సీతమ్మ జాతీయజెండాలను ఆవిష్కరించి జెండావందనం చేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయజెండాలను ఆవిష్కరించారు. జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేకాకర్షణగా నిలిచారు. వత్సవాయిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు వెంకటరాజారావు జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారులకు మిఠాయిలను పంచిపెట్టారు.



జగ్గయ్యపేట కోర్టు ఆవరణలో...



జుజ్జూరు మండల పరిషత్ కార్యాలయంలో..



పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ ఆలయం వద్ద...



గండ్రాయిలో మహనీయుల వేషధారణలో చిన్నారులు

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



శ్రీతిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



అమ్మవారి దర్శనానికి బోనాలతో వస్తున్న భక్తులు

పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవు దినం కావడంతో పాటు పలు శుభకార్యాలు ఉండటంతో అమ్మవారి దర్శనానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావటంతో ఆలయ క్యూలైన్లు, పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వేకువ జామునుంచే భక్తులు పాలు, పొంగళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు మధ్యాహ్న సమయంలో మునేరు అవతల మామిడి తోటల్లో సేద తీరారు.

హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలన



జగ్గయ్యపేట అర్బన్: మున్సిపల్ ఈఎన్‌సీ(ఇంజనీర్‌ఇన్‌చీఫ్) మరియన్న, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్రతో కలిసి ఆదివారం జగ్గయ్యపేట పట్టణంలో పర్యటించారు. హెడ్‌వాటర్ వర్క్స్‌ను పరిశీలించారు. పట్టణానికి కృష్ణాజలాలు 100శాతం సరఫరా కావాలంటే పైపులైన్ వ్యవస్థ మార్చాలని, ఇప్పటివరకు వస్తున్న 5 మెట్రిక్ లీటర్ల నీటి సామర్థ్యాన్ని 10 మెట్రిక్ లీటర్ల సామర్థ్యానికి పెంచాలని డీఈని ఆదేశించారు. హెడ్ వాటర్ వర్క్స్ నుంచి ప్రధాన రహదారి వరకు పైపులైన్ మార్చటానికి అంచనాలు తయారుచేయాలన్నారు. పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి అదనంగా రెండు నూతన వాటర్ హెడ్ ట్యాంకులు నిర్మించాల్సి ఉందని తెలిపారు. టిడ్కో గృహాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు కేటాయించి పనులు పూర్తయ్యేలా మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళతామన్నారు. వరదల కారణంగా ధ్వంసమైన రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి అవసరమయ్యే నిధులకు ప్రణాళిక సిద్ధం చేసి మంత్రి నారాయణకు అందజేస్తామని మరియన్న తెలిపారు. కమిషనర్ రామ్మోహనరావు, ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ స్వామినాయుడు, కౌన్సిలరు, నాయకులు పాల్గొన్నారు.